సాక్షి బాపట్ల

శుక్రవారం, 12, జూన్, 2026



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 517.70 అడుగులకు చేరింది. కుడి కాలువకు 3,031, ఎస్ఎల్‌బీసీకి 450 క్యూసెక్కులు విడుదలవుతోంది.

పులిచింతల సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో ప్రస్తుత నిల్వ 32.7952 టీఎంసీలు. ప్రాజెక్టు దిగువకు 400 క్యూసెక్కులు వదలబడుతున్నాయి.

నిమ్మకాయల ధరలు

తెనాలి: తెనాలి మార్కెట్ యార్డులో గురువారం క్వింటాల నిమ్మకాయలు కనిష్ట ధర రూ.2600, గరిష్ట ధర రూ.4800, మోడల్ ధర రూ.3800 వరకు పలికింది.

న్యూస్‌రీల్

వైద్య ఆరోగ్య శాఖ సంచాలకుడిగా నాగరాజు

గుంటూరు మెడికల్: గుంటూరు ప్రాంతీయ వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు (ఆర్డీ) గా డాక్టర్ కోసేటి నాగరాజును నియమిస్తూ గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం డాక్టర్ నాగరాజు వైఎస్సార్ కడప జిల్లా డీఎం హెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్నారు. ఈయనకు పదోన్నతి కల్పించి గుంటూరు ఆర్డీగా బదిలీ చేశారు. డాక్టర్ నాగరాజు తిరుపతిలో 1988లో ఎంబీబీఎస్ అభ్యసించారు. కడప జిల్లా కదిరిలో 1993లో సివిల్ ఆసిస్టెంట్ సర్జన్‌గా విధులో చేరి ప్రభుత్వ సర్వీసులోకి ప్రవేశించారు. డెప్యూటీ సివిల్ సర్జన్‌గా 2010లో, సివిల్ సర్జన్‌గా 2021లో పదోన్నతి పొందారు. రాజంపేట డెప్యూటీ డీఎంహెచ్‌ఓగా, వైఎస్సార్ కడప జిల్లా ఆసుపత్రిలో 13 సంవత్సరాల పాటు, వైఎస్సార్ కడప రిమ్స్‌లో ఐదు సంవత్సరాల పాటు విధులు నిర్వహించారు. ప్రస్తుతం పుల్ అడిషనల్ చార్జి ఆర్డీగా డాక్టర్ జి.శోభారాణి విధులు నిర్వహిస్తున్నారు. ఈమె జులై 31న ఉద్యోగ విరమణ చేయనున్నారు.

పాఠ్యపుస్తకాల కొరత వాస్తవమే

డీఈఓ షేక్ సలీమ్ బాషా

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన విక్రయ పాఠ్య పుస్తకాలను మార్కెట్‌లో అందుబాటులోకి తీసుకురావడంలో విఫలమైన ప్రభుత్వ తీరును మార్కెట్‌లోకి రాని పాఠ్య పుస్తకాల శీర్షికతో గురువారం 'సాక్షి'లో ప్రచురించిన కథనానికి జిల్లా విద్యా శాఖాధికారి షేక్ సలీమ్ బాషా స్పందించారు. జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన పాఠ్య పుస్తకాల కొరత ఉన్న వాస్తవమేనని, త్వరలోనే అన్ని తరగతుల పాఠ్య పుస్తకాలను అందుబాటులో ఉంచామని తెలిపారు.

జిల్లాలో సగటు వర్షపాతం 30.4 మి.మీ.

కొలిపోచు (గుంటూరు): గుంటూరు జిల్లాలో బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు ఆత్మగిడికగా మంగళగిరి మండలంలో 81.8 మిల్లీ మీటర్లు వర్షం పడగా, అత్మలంగా మేడికొండూరు మండలంలో 6.4 మి.మీ వర్షం కురిసింది. సగటున 30.4 మి.మీ వర్షపాతం నమోదైంది. వివిధ మండలాల్లో నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి.. తాడేపల్లి మండలంలో 77.6 మి.మీ., దుగ్గిరాలలో 70.8, తెనాలి 67.8, కొల్లిపర 47.4, చిట్టోలు 45, తుళ్లూరు 28.8, పెదకాకాని 27.2, గుంటూరు పశ్చిమ 26.4, గుంటూరు తూర్పు 18.4, పట్టెడయకూరు 16.6, ఫిరంగిపురం 8.6, పెదనందిపాడు 8.6, తాడికొండ 8.2, ప్రత్తిపాడు మండలంలో 7.2 మి.మీ చొప్పున వర్షం కురిసింది.

అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలకు గుంటూరు క్రీడాకారులు ఎంపిక

కొలిపోచు(గుంటూరు): నేపాల్ జూనియర్ బాలబాలికల అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలకు గుంటూరు జిల్లాకు చెందిన నలుగురు బాక్సర్లు ఎంపికై నట్లు జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు, వేద సీర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి దర్శ చరణ్ తెలిపారు. గురువారం స్థానికంగా ఎన్నికైనవారిని సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయనగరంలో శుక్రవారం నుంచి 14వ తేదీ వరకు నేపాల్ జూనియర్ బాలబాలికల విభాగంలో ఈ పోటీలు జరగనున్నాయన్నారు. బాలికల విభాగంలో 40 కిలోల కేటగిరిలో వజ్ర డియా జోషిలిన్ ఎంపికైంది అన్నారు. బాలుర విభాగంలో 70 కిలోల కేటగిరిలో శ్రీ కార్తికేయ, 55 కిలోల విభాగంలో జ్ఞాన సాయి, 35 కిలోల విభాగంలో చంద్రహాస్ ఎంపికై నట్లు వివరించారు. ఈ క్రీడాకారులతో పాటు బాక్సింగ్ కోచ్ ఇమ్మానియేల్ రాజు కూడా పోటీలకు హాజరయినున్నారని వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన గుంటూరు జిల్లా బాక్సర్లు విజయం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ కోలా చిరంజీవి మాట్లాడుతూ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు అసోసియేషన్‌తరపున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆక్వా రంగంపై సర్కారు కక్ష

- రైతుల ప్రయోజనాలపై నిర్లక్ష్యం
- చట్టం ఉన్నా ఖాతరు చేయని ఫీడ్ కంపెనీలు
- ఇబ్బడిముబ్బడిగా రుసుం పెంపు
- మరోవైపు రొయ్యల ధరలు తగ్గించిన సర్వస్వం
- వైఎస్ జగన్ రైతులకిచ్చిన బ్రహ్మాస్త్రం 'ఏపీ సడా'

చంద్రబాబు ప్రభుత్వం తీరుపై రైతుల ఆగ్రహం

రొయ్య రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన ఆంధ్రప్రదేశ్ కోస్టల్ ఆక్వా డెవలప్‌మెంట్ అథారిటీ (ఏపీ సడా)ను చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది. ఈ చట్టాన్ని పక్కన పెట్టి రొయ్య రైతుల ప్రయోజనాలను గండి కొడుతోంది. చట్టాన్ని ఖాతరు చేయకుండా ఫీడ్ కంపెనీలు, రొయ్య ప్రాసెసింగ్ యూనిట్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. చంద్రబాబు ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. సర్కారు రొయ్య రైతుల ప్రయోజనాల కోసం కాకుండా ఫీడ్ కంపెనీల లబ్ధి కోసం పని చేస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సాక్షి ప్రతినిధి, బాపట్ల: ఫీడ్, కెమికల్, మెటీరియల్ (రొయ్యలు) ధరలు తరచూ పెంచి రైతులకు ఇబ్బంది కలిగిస్తున్న కంపెనీలకు ముకుతాడు వేసేందుకు 2020లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం 'అప్‌డాస' తీసుకొచ్చింది. అప్పటి వరకూ ఫీడ్, కెమికల్‌తోపాటు రొయ్యల కొనుగోళ్లలో ఏపీ ప్రభుత్వ నియంత్రణ ఉండేది కాదు. దీంతో కంపెనీలు ఇష్టానుసారంగా వ్యవహరించాయి. దేశం మొత్తం రొయ్యలసాగులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాటా 70 శాతంగా ఉంది. ముఖ్యమంత్రి పర్యవేక్షణలో 'అప్‌డా' సంస్థ పనిచేస్తుంది. కమిటీలో రైతు నాయకులు ఉంటారు. అందరితో చర్చించి కమిటీ రొయ్య రైతుల ప్రయోజనాల కోసమే పనిచేసేలా చట్టం రూపొందించారు. ఫీడ్, మెటీరియల్, కెమికల్ కంపెనీలతోపాటు రొయ్యల ప్రాసెసింగ్ కంపెనీలు, యూనిట్లనూ అప్‌డా పరిధిలోకి తెచ్చారు. కంపెనీలు అడ్డగోలుగా ధరలు పెంచడానికి వీల్లేకుండా చర్యలు చేపట్టారు. యూనిట్స్ నకిలీ సీడ్ విక్రయించకూడదు. ప్రాసెసింగ్ కంపెనీలు రైతులకు తక్కువ ధరలు ఇచ్చినా అప్పుడా జోక్యం చేసుకుంటుంది. 2022లో ధాయిలాండ్‌కు చెందిన సీపీ కంపెనీ ఫీడ్ ధరలను రూ. 5 పెంచితే స్పందించిన అప్‌డా.. రైతుకనుకూలంగా పిలిపించి పెంచిన ధరను వెనక్కి తీసుకునేలా చేశారు.

ప్రకాశం జిల్లాలో మత్స్యశాఖ కార్యాలయం వద్ద రొయ్య రైతు సంఘం నిరసన (ఫైల్)

అదే సంవత్సరం డిసెంబర్‌లో.. పశ్చిమగోదావరి, ప్రకాశం, నెల్లూరులలో ఎగుమతి దారులు రొయ్యలు కొనకపోవడంతో అప్పుడా జోక్యం చేసుకుని కొనిపించింది. ప్రకాశం, నెల్లూరు, భీమవరం ప్రాంతాల్లో రొయ్యల సీడు దెబ్బతినగా యాంటిన్‌ల మెడలు వంచి తిరిగి రైతులకు సీడ్ ఇప్పించింది.

చేతులెత్తేసిన పాలకులు

చంద్రబాబు పాలనలో ఫీడు కంపెనీలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. ఇబ్బడిముబ్బడిగా ధరలు పెంచుకున్నా, రైతులకు ఇచ్చే రొయ్యల ధరలు తగ్గినా ప్రభుత్వం స్పందించడం లేదు. ప్రిబ్రవరి నెలలో కిలోకు రూ.4 చొప్పున సీడ్ ధరలను పెంచిన కంపెనీలు మే నెల 11న నెలామీ ఫీడ్‌కు రూ.8, టైగర్ ఫీడ్‌కు రూ.10 చొప్పున పెంచాయి. ఈ విషయం అటు ప్రభుత్వం, అప్‌డాతో పాటు రైతులకు చెప్పలేదు.

మంత్రిని ముందుపెట్టి కథ నడిపిస్తూ..

మంత్రి అచ్చెన్నాయుడిని ముందు పెట్టి ప్రభుత్వం ఫీడ్ కంపెనీల ప్రయోజనాల కోసం తంతాలు పదుతున్నట్లు విమర్శలున్నాయి. మూడు రోజుల క్రితం మంత్రి నిర్వహించిన సమావేశం టీమ్‌మనరు సమావేశంలో చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఫీడ్ ధరలు పెంచుకోవన్నదాపోతే..స్టాంటు మూసివేస్తామని కంపెనీలు బెదిరిస్తున్నాయని కొందరు రైతు ప్రతినిధులను మంత్రి హెచ్చరించినట్లు ప్రచారం ఉంది. దీనిపై రైతు ప్రతినిధులు మండిపడుతున్నారు. అమరావుపురం ప్రాంతానికి చెందిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకుడు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన టీడీపీ, జనసేన నేతలను ఏపీ అప్‌డా ప్రతినిధులుగా ఎంపిక చేశారని, వారికి రొయ్యల చెరువులతో సంబంధం లేదని పలువురు విమర్శిస్తున్నారు.

నాడు దిగొచ్చిన కంపెనీలు

రైతుల ప్రయోజనాలకు భంగం కలిగించడంపై వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్.జగన్ తీవ్రంగా స్పందించారు. ప్రెస్‌మీట్ పెట్టి కంపెనీల తీరును తప్పుబట్టారు. రైతులతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. మరోవైపు రొయ్య రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులు రోడ్డెక్కారు. ఒంగోలు, ఇతర ప్రాంతాల్లో మత్స్యశాఖ కార్యాలయాల వద్ద ఆందోళనలు నిర్వహించారు. దీంతో ఫీడ్ ధరల పెంపునకు కంపెనీలు నిలిపివేశాయి. కొద్దికాలం తర్వాత చంద్రబాబు ప్రభుత్వం మద్దతుతో ఫీడ్ ధరలు పెంచుకునేందుకు కంపెనీలు సిద్ధమయ్యాయి. కొందరు నకిలీ రైతులను అప్పుడా సభ్యులుగా ఎంపిక చేసినట్లు ప్రచారం ఉంది. కంపెనీలకు పీఠే అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. రెండు రోజులక్రితం రాష్ట్ర వ్యాప్తంగా కొందరు రైతు నేతలతో భీమవరంలో సమావేశం నిర్వహించారు. ప్రకాశం, నెల్లూరు, బాపట్ల, గుంటూరు ప్రాంతాలకు చెందిన ఏపీ సదరన్ డిస్ట్రిక్ట్స్ ఆక్వా పార్మర్స్ అసోసియేషన్ నేతలు రొయ్య ఫీడ్ ధరలు పెంచకోవడానికి అంగీకరించేది లేదన్నారు. ఫిష్ ఆయిల్‌తోపాటు మండికరుకు ధరలు పెరిగాయని, ఈ పరిస్థితిలో ఫీడు ధరలు పెంచకతోపే నష్టాలు వస్తాయని కంపెనీలు చెప్పినట్లు అక్కడి సమావేశం నిర్వహించిన రైతు నేతలకు వివరించి వే ప్రయత్నం చేశారు. 20 రోజుల క్రితం వంద కౌంట్ రొయ్యల ధర రూ.270 ఉంటే ఈ రోజు రూ.230కి పడిపోయిందని, రూ.2100 రొయ్యల ధరలు పెంచి ఫీడు ధర పెంచుకోవాలని రైతు నేతలు మెలిక పెట్టినట్లు తెలుస్తోంది. దీంతో సమావేశం అర్థాంతరంగా ముగిసినట్లు సమాచారం.

పారదర్శకంగా ఓటర్ల జాబితా తయారీ

జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

బాపట్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీ పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీపై రాజకీయపార్టీల నాయకులతో కలెక్టర్ గురువారం స్థానిక కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ వరకు ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీ విధానం కొనసాగుతుందని చెప్పారు. జూలై 21న డ్రాఫ్ట్ రోల్ ప్రకటిస్తాని, నవంబర్ 18వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 22న తుది జాబితాకు చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న మూడు నెలలు సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ సమర్థంగా నిర్వహించడానికి యంత్రాంగం ప్రణాళికతో ముందుకు వెళ్తుందన్నారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ 65.5శాతం పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. ఓటు హక్కుకు ఆధార్ కార్డు ఒకటే ప్రామాణికం కాదని, 13 రకాల ప్రమాణాల పత్రాలు ఉన్నాయన్నారు. ఓటర్ల విభాగాల ప్రక్రియకు అనే సంవత్సరం డిసెంబర్‌లో.. పశ్చిమగోదావరి, ప్రకాశం, నెల్లూరులలో ఎగుమతి దారులు రొయ్యలు కొనకపోవడంతో అప్పుడా జోక్యం చేసుకుని కొనిపించింది. ప్రకాశం, నెల్లూరు, భీమవరం ప్రాంతాల్లో రొయ్యల సీడు దెబ్బతినగా

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

అదేలేదా వస్తే మీ దృష్టికరణ పత్రాలు చూపిస్తారన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియవలసిందిగా కోరారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ సంయుక్త కలెక్టర్, డీఆర్వో జి.గంగాధర్‌గౌడ్, రాజకీయ పార్టీల నాయకులు రామకృష్ణ, గంగయ్య, రవి, మల్లాయి పాల్గొన్నారు.

పిల్లి కూతలు కూస్తే .. నాలుక కత్తిరిస్తాం..

- వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నేతల ఆగ్రహం
- పార్టీ అభిమాన వైఎస్ జగన్‌పై అనుచిత వ్యాఖ్యలకు ఖండన

గుంటూరు ఎడ్యుకేషన్: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు నోరు అదుపులో పెట్టుకోకుంటే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం నగర అధ్యక్షుడు పాటిబండ్ల కిరణ్‌కుమార్ హెచ్చరించారు. గురువారం బృందావన్‌గార్డెన్స్‌లోని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని విధంగా బడ్జెట్‌పాటు సంక్షేమ పాలన అందించిన వైఎస్ జగన్‌పై నోటికొచ్చినట్లు మాట్లాడుతూ మాణిక్యరావుకు తగదని, వైఎస్ జగన్‌కు విమర్శించే స్థాయి ఆతనికి లేదన్నారు. టీడీపీలోని అగ్రవర్ణ నేతలు మాణిక్యరావును ముందు ఉంచి, విమర్శలు చేస్తున్నారని, టీడీపీలో మాణిక్యరావు బలి పశువేనని అన్నారు. హామీలు అమలు చేయడం విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పార్టీ పరిశ్రమ నియోజకవర్గ ఎస్సీ విభాగం అధ్యక్షుడు జి.ప్రభు మాట్లాడుతూ డీఎస్పీతో తమకు నష్టం జరిగిందని 200 మంది అధ్యక్షులు కోర్టుకు వెళ్లారని, మెరిట్‌జాబితాలను కలెక్టరేట్లో చదువు ప్రదురించలేదన్నారు. డీఎస్పీలో అనిశీతి జరిగిందనే విషయం విద్యాశాఖ మంత్రి లోకేష్ మాట్లాడకపోవడంతోనే అధ్యక్షుడుతోందన్నారు. తూర్పు నియోజకవర్గ ఎస్సీ విభాగం అధ్యక్షుడు జి.అంకాలరావు మాట్లాడుతూ డీఎస్పీ అక్రమాలపై సీబీఐ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు మనోజ్, వెంకట్రావు బత్తుల, కులిపూడి కిరణ్, బాబు, సందీప్, దుర్గారావు, పాలపర్తి గోవర్ధన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాటిబండ్ల కిరణ్‌కుమార్, పక్కన అంకాలరాజా, ప్రభు తదితరులు

హత్య కేసులో దంపతుల అరెస్టు

చిలకలూరిపేట: వృద్ధిని దారుణంగా హతమార్చిన దంపతులను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. చిలకలూరిపేట రూరల్ సర్కిల్ కార్యాలయంలో చిలకర్తి సమావేశంలో సరసరావుపేట డీఎస్పీ ఎం.హనుమంతరావు తెలిపిన వివరాల మేరకు... పట్టణం లోని ఎస్ఎంఎస్ షాదీఖానా సమీపంలో షేక్ కాలేషావలి, షేక్ మసీషా దంపతులు నివాసం ఉంటారు. మసీషాకు చిలకలూరిపేట మండలం పసుమర్రు గ్రామానికి చెందిన షేక్ జాకీర్ హుస్సేన్‌తో వివాహేతర సంబంధం ఉంది. ఈ సేవద్దుంలో భార్యాభర్తల మధ్య గొడవలు ఏర్పడ్డాయి. కాలేషావలి రెడ్డి బజారులో వేరే ఇల్లు అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నాడు. ఆయనప్పటికీ మసీషా, జాకీర్‌హుస్సేన్‌ల మధ్య వివాహేతర సంబంధం కొనసాగుతూనే ఉంది. జాకీర్ హుస్సేన్ జీవించి ఉన్నంత కాలం తమ మధ్య గొడవలు తప్పవని, ఆతనిని అడ్డు తొలగించుకొని సంతోషంగా ఉందామని భార్యకు నచ్చ చెప్పారు. దీనికి ఆంగీకరించిన మసీషా తన భర్త చెప్పిన ప్రకారం జాకీర్ హుస్సేన్‌కు ఈ నెల ఒకటో తేదీన ఫోన్ చేసి పిలిపించింది.



జాకీర్ హుస్సేన్ వచ్చాక దంపతులు ఇద్దరూ కలసి దీవ్రంగా కొట్టి, తాడుతో గొంతు బిగించి హత్య చేశారు. మృతదేహాన్ని వాహనం ద్వారా తీసుకువెళ్లి చేలూరు- జాలాది రోడ్డులో పడవేశారు. రెండో తేదీన మృతదేహాన్ని గుర్తించిన జాకీర్‌హుస్సేన్ భార్య షేక్ షహీనా పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి ఇరువురు సెల్‌ఫోన్లతోపాటు మృతదేహాన్ని తరలించేందుకు ఉపయోగించిన వాహనం, మృతుడి స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. సీఐ బిసబ్బాయయ్య, రూరల్ ఎస్ఐ జి అనిల్‌కుమారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ లేఖా ప్రియాంక, సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి రిమాండ్

బాపట్ల: బ్లెండోవర్ బాండ్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి 30 రోజులు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. సూర్యదుప్పురం గ్రామానికి చెందిన అంగడి చంద్రబాబుపై 11 కేసులు ఉన్నాయి. 30 రోజులు రిమాండ్, రూ. రెండు లక్షలు జరిమానా విధించారు. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ... బ్లెండోవర్ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. ఆన్ సరమైతే పీడీ చట్టం ప్రయోగించి జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనుకబోమని హెచ్చరించారు. బోలే శ్రీ నెంబర్ 112కు కాల్ చేసి అందరూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చీరాల బ్రాంచి, భవాని థియేటర్ ఎదురు, ఆంధ్రప్రదేశ్ రోడ్డు, చీరాల, బాపట్ల జిల్లా, ఎపి-523155. ఫోన్: 08594-237655

ఈ-వేలం అమ్మకం ప్రకటన అనుబంధం-IV A

[రూల్ 8(6) కి సంబంధించిన నిబంధనలను చూడండి] సిఫార్సు అమ్మకమునకు సంబంధించిన అమ్మకపు ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద సిఫార్సు అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం (ప్రకటన)
సెక్యూర్డ్ క్రెడిటర్ లయన్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు బుణగ్రహీత(లు)/హామీదారు(లు) మెస్సర్స్ సంతోష్ కుమార్ మిర్యాల మరియు మహేష్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చీరాల బ్రాంచి యొక్క అధికారి వారిని సిఫార్సుతో తమ వద్దనున్నట్టుగా / భౌతికంగా స్వాధీనత చేసుకున్నట్టుగా బ్యాంక్ తనవా ఆస్తులలోనున్న దిగువ వివరించిన సిఫార్సు "సత్వర ఎలా ఉన్నది ఆలానే" "సరి లేదు ఎలా ఉంటే అలాగే" "పరిచయ లేదు" "ఆశ్రయ నిమయ్యలో ఆలే" పద్ధతిలో తేది. 29.06.2026 నే ఆన్‌లైన్ వెబినార్లలో PSB Alliance Pvt. Ltd. వారిచే https://baanknet.com నందు విక్రయించబడునని దీనిమీద ప్రకటించడమైనది. ఇందు ప్రత్యేకంగా బుణగ్రహీత(లు)/హామీదారు(లు) కు బంధువులుమరియు సూచించబడునవి. కిలువుధర, ధరావత్తు మరియు సిఫార్సు వివరములు దిగువ తెలుపబడినవి. దిగువిన వివరములు కొరకు మరియు అమ్మకం నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్స్ వెబ్‌సైట్ https://www.centralbankofindia.bank.in లేదా PSB Alliance Pvt. Ltd. వెబ్‌సైట్ https://baanknet.com లోని లింక్ ద్వారా తెలుసుకోగలరు.

1 ఆస్తివివరణ/బుణగ్రహీత/సహదారుడు/తనఖాదారుల యొక్క పేరు మరియు చిరునామా:
బుణగ్రహీత: శ్రీ జక్కల చెంచయ్యగారు, తండ్రి: వెంకయ్య, సి.నెం.1-78, బోయిగా మందగిరులు గ్రామము, పర్చూరు మండలం, బాపట్ల జిల్లా-523169.
రిమాండ్‌లోకి 13(2) కింద బకాయిలు: 30-07-2024 తేదీనాటికి రు.48,67,863.75/- (అక్షరాల నలభై ఎనిమిది లక్షల అరవై మూడు వేల ఎనిమిది వందల అరవై మూడు రూపాయలు మరియు దీనికి పై వడ్డీ మరియు ఇతర ఖర్చులు, తదుపరి రికవరీలు ఏవైనా ఇంకో తేదీనాడు.
ఆస్తి వివరములు:
బాపట్ల జిల్లా, పర్చూరు మండలం, పర్చూరు గ్రామము, ఆర్‌ఎస్‌నెం 2 పర్చూరు గ్రామ పరిధి, సర్వే నెం.494/2 నందు డి.నెం. 13-24 నందు మొత్తం 1048.5 చ.గజాల విస్తీర్ణము (48.40 చదరపుటడుగుల స్థలమునుగల ఫ్లాట్ నెం.1, 2 & 3 మొత్తం స్థలములోని తారకరామ ఎన్క్లేవ్ నందు, రెండవ అంతస్తులో శ్రీ అజీజ వెంకటేశ్వరరావు పేరుమీద గల రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.203 మరియు అందులో ఇమిడియున్న భూవిస్తీర్ణత నచే యాచనాన్ని. దీనికి హద్దులు: తూర్పు: ఖుమ్మి నరంగా 7 అ. వెడల్పు; ఉత్తరం: అన్నాశాకాయం; పడమర: అన్నాశాకాయం; దక్షిణం: అన్నాశాకాయం.
బ్యాంకుకు తెలిసి పైన పేర్కొన్న ఆస్తిపై ఉన్న ఇతర బుణభారాల వివరాలు: తెలియదు.
రిజర్వుధర: రూ.10,00,000/- ధరావతు: రూ.1,00,000/- బిడ్ పెంపువేల మొత్తం: రూ.10,000/-

2 ఆస్తివివరణ/బుణగ్రహీత/సహదారుడు/తనఖాదారుల యొక్క పేరు మరియు చిరునామా:
బుణగ్రహీత: శ్రీ దత్తినేని దయాప్రకాశ్, తండ్రి: అంజయ్య, సి.నెం. 6-53, దేవర్నపాలెం గ్రామము, పర్చూరు మండలం, బాపట్ల జిల్లా-523169.
రిమాండ్‌లోకి 13(2) కింద బకాయిలు: 30-07-2024 తేదీనాటికి రు.49,77,772.75/- (అక్షరాల నలభై తొమ్మిది లక్షల డెబ్బై రెండు వేల ఏడు వందల రెండు రూపాయలు మరియు దీనికి పై వడ్డీ మరియు ఇతర ఖర్చులు, తదుపరి రికవరీలు ఏవైనా ఇంకో తేదీనాడు.
ఆస్తి వివరములు:
బాపట్ల జిల్లా, పర్చూరు మండలం, పర్చూరు గ్రామము, ఆర్‌ఎస్‌నెం 2 పర్చూరు గ్రామ పరిధి, సర్వే నెం.494/2 నందు డి.నెం. 13-24 నందు మొత్తం 1048.5 చ.గజాల విస్తీర్ణము (48.40 చదరపుటడుగుల స్థలమునుగల ఫ్లాట్ నెం.1, 2 & 3 మొత్తం స్థలములోని తారకరామ ఎన్క్లేవ్ నందు, రెండవ అంతస్తులో శ్రీ బిడ్డనేని రమేష్‌బాబు పేరుమీద గల రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.205 మరియు అందులో ఇమిడియున్న భూవిస్తీర్ణత నచే యాచనాన్ని. దీనికి హద్దులు: తూర్పు: ఖుమ్మి నరంగా 7 అ. వెడల్పు; ఉత్తరం: అన్నాశాకాయం; పడమర: అన్నాశాకాయం; దక్షిణం: అన్నాశాకాయం.
బ్యాంకుకు తెలిసి పైన పేర్కొన్న ఆస్తిపై ఉన్న ఇతర బుణభారాల వివరాలు: తెలియదు.
రిజర్వుధర: రూ.10,00,000/- ధరావతు: రూ.1,00,000/- బిడ్ పెంపువేల మొత్తం: రూ.10,000/-

3 ఆస్తివివరణ/బుణగ్రహీత/సహదారుడు/తనఖాదారుల యొక్క పేరు మరియు చిరునామా:
బుణగ్రహీత: శ్రీ మణిత్ర శేఖర్‌బాబు, తండ్రి: మల్లయ్య, సి.నెం.1-33, దేవర్నపాలెం గ్రామము, పర్చూరు మండలం, బాపట్ల జిల్లా-523169.
రిమాండ్‌లోకి 13(2) కింద బకాయిలు: రు.38,74,417/- (అక్షరాల మూడు వందలడెబ్బై నాలుగు వేల నాలుగు వందల పదహారు రూపాయలు మాత్రమే) ఫైన్ 30-07-2024 తేదీనాటికి వడ్డీ మరియు ఇతర ఖర్చులు, తదుపరి రికవరీలు ఏవైనా ఇంకో తేదీనాడు.
ఆస్తి వివరములు:
బాపట్ల జిల్లా, పర్చూరు మండలం, పర్చూరు గ్రామము, ఆర్‌ఎస్‌నెం 2 ప